October - 2021



వడమాలపేట: గాంధీజన్మదిన సందర్భంగా శనివారం మండలంలోని పత్తిపుత్తూరులో స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సుధాకర్, రాం కుమార్, సర్పంచ్ రవికుమార్‌లు పాల్గొన్నారు.



అధిక ఉత్పత్తికి నూతనపద్ధతులు అవలంబించాలి



ముగిసిన నైపుణ్య శిక్షణా కార్యక్రమం



పాలంబడితో అధిక దిగుబడులు



రైతులకు మినుములు పంపిణీ

ఎరువులు పంపిణీ చేస్తున్న మురళి నాయుడు

ప్రజాశక్తి - తొట్టంబేడు : మండలంలోని చోడవరం
పంచాయతీలో రాస్ కెవికె వ్యవసాయ శా
ఆధ్వర్యంలో 50 ఎకరాలకు మినుము పంటకు టీబీ
104 విత్తనాలు కలుపు మందు అందజేశారు. ఒక్కొక్క
రైతుకు ఎకరా పొలంకు 15 కేజీలు చొప్పున టి బీ
104 విత్తనాలు పెండిమేథాలిన్ కలుపు మందు
పీఎస్‌బీతోపాటు రైజోబియం ఇచ్చారు. మినుము
పంటపై రైతులకు శిక్షణ అందించారు.శిక్షణలో
డిఆర్‌సి, డిడిఎ మల్లికార్జున ఏవో శశికళ, రాస్ ఎస్ కె
వికె సైంటిస్ట్‌లు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధి
కారి సుధాకర్‌రెడ్డి, చోడవరం రైతులు పాల్గొన్నారు.



సస్య రక్షణతో అధిక దిగుబడులు

వడమాలపేట: సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధ్యమని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలోని కాయంపేట గ్రామంలో రాస్-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మిరప రైతులకు సాగుపై శిక్షణ అందించారు. మిరప సాగు విధానంలో సాళ్ల పద్ధతిలో విత్తుకోవడం, సిఫారసు చేసిన ఎరువులను వాడుకోవడం.. చీడ పీడల నివారణకు ఎర్రబుట్టలను, జిగురు అట్టలను అమర్చడం చేసుకోవాలన్నారు. అనంతరం 30 మంది రైతులకు చెందిన మట్టి నమూనా పరీక్ష పత్రాలను అందించి వివరించారు. మట్టి నమూనా ఫలితాల్లో నత్రజని తక్కువగా ఉందని.. భాస్వరం , పొటాష్‌ల స్థాయి ఎక్కువగా ఉందని.. స్వల్ప క్షారగుణం కలిగి ఉందని వివరించారు. పరీక్ష పత్రాల ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు దివ్య, రాముకుమార్, రైతులు పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్ష ఫలితాలను రైతులకు అందిస్తున్న కేవీకే శాస్త్రవేత్త సుధాకర్

సాక్షి Tue, 26 October 2021
https://epaper.sakshi.com/c/63960038



డాక్టర్ శ్రీనివాసులుకు అవార్డు

ప్రజాశక్తి - రేణిగుంట టౌన్ : ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో నిర్వహించిన 3వ అంతర్జాతీయ సదస్సులో రాస్-కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎస్. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన చిత్తూరు జిల్లా చిన్నగొట్టిగల్లు మండలంలోని చిట్టేచెర్ల, ధీన్ దార్లపల్లి గ్రామాలలో నిక్రా పథకంలో భాగంగా 'టమోటాలో పాలిథీన్ మల్చింగ్ ఉపయోగించి నీటి సంరక్షణ, కలుపు నివారణ తద్వారా సాగు ఖర్చు తగ్గించి అధిక దిగుబడి, ఆదాయం పొందటం' పై రైతుల పొలాల్లో 2016 నుంచి 2020 వరకు నిర్వహించిన ప్రదర్శనా క్షేత్రాల ఫలితాలపై పరిశోధనా పత్రంను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేసి దిగుబడులు మరియు ఆదాయం పెంచడానికి చేసిన కృషిని గుర్తించి ఉత్తమ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త అవార్డును ఈ సదస్సులో బహూకరించారు. విశ్వ విద్యాలయం, ఉత్తరాఖండ్, షేర్ ఎ బంగ్లా వ్యవసాయ విశ్వ విద్యాలయం, బంగ్లాదేశ్, ఉద్యాన కళాశాల, యాంగ్జీ విశ్వ విద్యాలయం, చైనా, నేల మరియు నీరు పరిశోధనా సంస్థ, ఇరాన్ మరియు మృత్తిక శాస్త్ర విభాగం, మలేషియాకు సంబంధించిన ఉపకులపతులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.